క్లుప్తంగా

గ్యాస్ కనెక్షన్స్ పంపిణీ


లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ

పామూరు: ప్రభుత్వం ఉచితంగా అందజేసిన గ్యాస్ కనెక్షన్‌లను లబ్ధిదారులు వినియోగించుకోవాలని ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అన్నారు. మండలంలోని మోపాడు, తూర్పుకట్టకిందపల్లె గ్రామాల్లో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను వివరించి లబ్ధిదారులకు మంజూరైన ఉచిత గ్యాస్ కనెక్షన్‌లను పంపిణీచేశారు.

అభివృద్ధి ప్రణాళికలు రూపొందించండి


గ్రామాల అభివృద్ధి ప్రణాళికల తయారీని వివరిస్తున్న ఎంపీడీఓ జలజాక్షి


జరుగుమల్లి: పంచాయతీ ఆదాయ వనరులు, 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని ఎంపీడీఓ కె.జలజాక్షి పేర్కొన్నారు. 2024–25 సంవత్సరానికి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, మండల పరిషత్ అభివృద్ధి పనులకు ప్రణాళికల తయారీపై కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం శిక్షణ ఇచ్చారు. నిర్ణీత వ్యవధిలోగా ప్రణాళికలు రూపొందించాలని ఎంపీడీఓ సూచించారు. ఈఓపీఆర్డీ ఎం. అంజలీదేవి, జూనియర్ అసిస్టెంట్ ఆర్.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజలకు చేరువగా ఫ్యామిలీ డాక్టర్


బాలికకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ మల్లికార్జునరావు

జరుగుమల్లి: పల్లెవాసుల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని, దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఇంటి ముంగిటే వైద్య సేవలు అందిస్తున్నామని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జునరావు తెలిపారు. మండల పరిధిలోని ఎడ్లూరపాడు గ్రామంలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వైద్య విభిరంలో 58 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 104 సిబ్బంది, స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది వైద్య సేవలు అందించారు.

19 బాటిళ్ల అక్రమ మద్యం స్వాధీనం



సీజ్ చేసిన మద్యాన్ని చూపుతున్న ఎస్సై ఖాదర్‌బాషా

టంగుటూరు: టంగుటూరు పోతుల చెంచయ్య కాలనీలో కె.కాలేషావలి అక్రమ మద్యం అమ్ముతుండగా పలు రకాల 180 ఎంఎల్ మద్యం బాటిళ్లు 19 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఖాదర్ బాషా శుక్రవారం తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరచనున్నట్లు చెప్పారు.

సులభతర పద్ధతిలో విద్యాబోధన చేయాలి

సీఎస్‌పురం(పామూరు): ఉపాధ్యాయులు విద్యార్థుల పూర్వపు విద్యాస్థితిని గుర్తించి వారికి అర్థమయ్యే రీతిలో సులభతర పద్ధతిలో విద్యా బోధన చేయాలని ఎంఈఓ రాజాల కొండారెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో శుక్రవారం రెండవరోజు ప్రాథమికస్థాయి పాఠశాల సముదాయ సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ మాట్లాడుతూ బోధనోపకరణాలతో విద్యార్థులను ఆకట్టుకుని వారికి సులభతర పద్ధతిలో విద్యాబోధన చేయాలన్నారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం ఎస్‌కే.ఖాదరున్నీసాబేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

సీఎస్‌పురం(పామూరు): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ ఎప్పుడూ ముందుంటుందని యూటీఎఫ్ మండల గౌరవాధ్యక్షుడు జి.వేమనారాయణ అన్నారు. స్థానిక పాఠశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో 2024 నూతన సంవత్సర యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను యూటీఎఫ్ సంఘ నాయకులు ఆవిష్కరించారు. షేక్.రజియా, హస్తి వీరాంజనేయులు, యస్.వెంకట్రామయ్య, యస్.తిరుపతయ్య, ఇర్ల కొండయ్య, డి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న చైర్మన్ గఫార్


టంగుటూరులో కబడ్డీ ఆడుతున్న మహిళలు


కొండపి ఉన్నత పాఠశాలలో షటిల్ బ్యాడ్మింటన్ ఆడుతున్న విద్యార్థినులు

ప్రతిభను వెలికితీసేందుకే పోటీలు

కనిగిరి రూరల్: గ్రామీణ స్థాయిలో పోటీలు వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్ర పోటీలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న క్రీడా పోటీలను శుక్రవారం చైర్మన్ గఫార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడా అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నట్లు చెప్పారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్లు దేవరాజ్, దాసరి మురళీ, పీడీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

■ పీసీపల్లి: క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పోటీలు నిర్వహిస్తుందని ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి అన్నారు. మండలంలోని పెదయిర్లపాడులో ఆటల పోటీలనుఆయన ప్రారంభించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, షటిల్ విభాగాల్లో పోటీలు జరిగాయి.

■ వెలిగండ్ల: గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా సామర్థ్యాలను వెలికి తీయాలనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రవేశపెట్టారని సర్పంచ్ టి.సురేష్‌బాబు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన క్రికెట్ పోటీల్లో సర్పంచ్ టి. సురేష్‌బాబు బ్యాటింగ్ చేశారు. మండలంలోని 12 గ్రామ సచివాలయాల్లో ఆడుదాం ఆంధ్ర పోటీలు శుక్రవారంతో ముగిశాయి. గ్రామస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మండల స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంపీడీఓ టి సుకుమార్ తెలిపారు.

■ సీఎస్‌పురం(పామూరు): పోటీలు క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు అన్నారు. సీఎస్‌పురంతోపాటు మండలంలోని మొత్తం 15 గ్రామ సచివాలయాల పరిధిలో శుక్రవారం ఆడుదాం ఆంధ్రా క్రీడలు ఉత్సాహంగా సాగుతున్నాయి. క్రీడలను తహసీల్దార్ షేక్.నాగూర్ మీరా, ఎంపీడీఓ రామచంద్రరావు, ఈఓపీఆర్డీ కె.సుందరరామయ్య, ఎంఈఓలు జె.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డిలు పర్యవేక్షిస్తున్నారు. కోవిలంపాడు, రాజుపాలెం సచివాలయాల్లో క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ పోటీలు ఉత్సాహంగా సాగాయి. వైఎస్సార్‌సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బజాజ్‌బుజ్జి, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

■ పామూరు: మండలకేంద్రమైన పామూరు 4 సచివాలయాలతోపాటు మండలంలోని మిగిలిన 15 సచివాలయాల్లో ఆడుదాం ఆంధ్రా ఆటలపోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. కంబాలదిన్నె, దూబగుంట్ల, పడమటి కట్టకిందపల్లె గ్రామాల్లో క్రికెట్ పోటీలు ఉత్కంఠగా సాగుతున్నాయి. పోటీలను తహసీల్దార్ ఆవుల సురేష్, ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, ఈఓపీఆర్డీ కేఎల్.శ్రీనివాసరావులు పర్యవేక్షిస్తున్నారు.

■ హనుమంతునిపాడు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడలు సాగుతున్నాయి. శుక్రవారం 14 సచివాలయ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలల్లో క్రీడా ప్రాంగణాలో క్రీడా కారులు ఉత్సాహంగా పాల్గొని పోటాపోటీగా తలపడి ఆడుతున్నారు. నందనవనం సచివాలయ పరిధిలో జరుగుతున్న వాలీబాల్ పోటీలను ఇన్‌చార్జి ఎంపీడీఓ కేవి క్రిష్ణారావు ప్రారంభించారు. ఎంఈఓలు ఎస్.రమణయ్య, జి.పెద్దిరాజు, కార్యదర్శులు,వీఆర్వోలు క్రీడల నిర్వహణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా పోటీలు

సింగరాయకొండ: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని క్రీడా మైదానంలో కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగాయి. గ్రామ సచివాలయం–3 కార్యదర్శి సుశీల, పిడి జంషీర్, తదితరులు పర్యవేక్షించారు.

■ మర్రిపూడి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ పోటీలను తిలకించేందుకు అధిక సంఖ్యలో గ్రామస్తులు హాజరయ్యారు. కార్యక్రమంలో పీఈటీ ఎం.సుభాషిణి, వెల్ఫేర్ అసిస్టెంట్ సీతాలక్ష్మి, మహిళపోలీస్ కృష్ణవేణి పోటీలను పర్యవేక్షించారు.

■ టంగుటూరు: గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎంఈఓ చెంచుపున్నయ్య పేర్కొన్నారు. టంగుటూరు, కాకుటూరివారిపాలెం గ్రామాల్లో పోటీలను ఆయన పర్యవేక్షించారు. కాకుటూరివారిపాలెంలో క్రికెట్ మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించారు. టంగుటూరు 4వ సచివాలయం పరిధిలో పురుషులు, మహిళలకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. పీడీలు తుళ్లిబిల్లి ఆశోక్‌బాబు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

■ కొండపి(సింగరాయకొండ): కొండపి మండలంలోని 14 గ్రామ సచివాలయాల పరిధిలో శుక్రవారం షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. కొండపి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బాల బాలికలు పోటాపోటీగా ఆడారు. అధికారులు, ఉపాధ్యాయులు పోటీలను పర్యవేక్షించారు.


క్రీడాకారులతో చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు


పెదయిర్లపాడులో షటిల్ ఆడుతున్న క్రీడాకారులు


మర్రిపూడిలో ఉత్సాహంగా జరుగుతున్న కబడ్డీ పోటీలు


కోవిలంపాడులో క్రికెట్ పోటీల్లో సత్తాచాటిన మిట్టపాలెం జట్టు


కాకుటూరివారిపాలెంలో టాస్ వేసి క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న ఎంఈఓ


నందనవనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వాలీబాల్ పోటీలు


క్రికెట్ పోటీల్లో నెగ్గి ఆనందం పంచుకుంటున్న కట్టకిందపల్లె క్రికెట్‌టీం

సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా


సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

సీఎస్‌పురం(పామూరు): అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజకపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం మండలంలోని ఉప్పలపాడు సచివాలయ పరిధిలోని ఉప్పలపాడు, గుంతచెన్నంపల్లి, పుల్లగూరపల్లి, గోరంట్లపల్లి, పందిళ్లపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బుర్రా ప్రభుత్వం నుంచి వివిధ పథకాల రూపంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాల లబ్ధిని గడప గడపకూ వెళ్లి లబ్ధిదారులకు వివరించి వారికి పథకాల బుక్‌లెట్‌ను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిందని, ఇంగ్లిష్ మీడియం ఏర్పాటు చేయడంతో పాటు, పేదరికం ఉన్నతవిద్యకు అడ్డుకాకూడదని భావించి విద్యార్థుల కుటుంబాలకు తోడ్పాటుగా పాఠశాలల్లో చదువుకునే వారికి అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతిదీవెన పథకాలతో ఆర్థికసాయం అందిస్తున్నారన్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు రానివారు ఎవరైనా ఉంటే తక్షణం వలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నివేశనా స్థలం కావాలని, కాలనీలు మంజూరు చేయించాలని ఎమ్మెల్యే దృష్టికి తేగా తక్షణం దరఖాస్తు చేయించి వారికి పథకాలు మంజూరయ్యేలా చూడాలని ఎమ్మెల్యే సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే నవరత్నాల పథకాల పేరుతో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమానికి ఘన స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులుయాదవ్, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఈఓపీఆర్డీ కె.సుందరరామయ్య, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, భైరవకోన ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, మేకల బాలు, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, ఉప్పలపాడు సర్పంచ్ యంబడి ప్రవీణ్‌కుమార్, పుల్లగూరపల్లి సర్పంచ్ యం.భానుతేజ, ఏఎంసీ డైరెక్టర్ కె.రమణారెడ్డి, ఇండ్లా బాలయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పలువురు నాయకులు, పాల్గొన్నారు.

■ కనిగిరి రూరల్: ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులంతా సమష్టిగా ప్రణాళికాబద్ధంగా పనిచేసి కనిగిరి కొండపై తిరిగి వైఎస్సార్ సీపీ జెండాను ఎగురేద్దామని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో శుక్రవారం మున్సిపల్ పాలక మండలి సభ్యుల సమావేశం చైర్మన్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో టీడీపీ నేతలు చేస్తున్న దుష్ప్రచారాలను ఎక్కడి కక్కడ తిప్పికొట్టాలన్నారు. ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాల ద్వారా రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు పార్టీలకతీతంగా లబ్ధి చేకూరిందని వివరించాలన్నారు. మున్సిపల్ చైర్మన్ గఫార్, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, తమ్మినేని సుజాతరెడ్డి, కౌన్సిలర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, శ్రీరాం సతీష్, దేవరాజ్, పులి శ్రీనివాసులరెడ్డి, దేవకి రాజీవ్, రామనబోయిన శ్రీను, దాసరి మురళీ, పసుపులేటి అరుణోదర్, నక్కా రామకృష్ణ, సయ్యద్ రిజ్వానా ఖాలక్, దేవకి సత్యావతి, కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీను, జి.అబ్రహం లింకన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జేవీడీ నిధులు రూ.4.69 కోట్లు విడుదల


జగనన్న విద్యా దీవెన చెక్కును ప్రదర్శిస్తున్న ఏఎస్‌డబ్ల్యూ దానయ్య

కొండపి(సింగరాయకొండ): కొండపి నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన 4వ విడత నిధులు రూ.4,69,58,747ను తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు కొండపి సహాయ సాంఘిక సంక్షేమ శాఖాధికారి యు.దానయ్య తెలిపారు. కొండపి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం జగనన్న విద్యా దీవెన నిధుల విడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కొండపి నియోజకవర్గంలోని 5,982 మంది ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఆపై చదువులు చదువుతున్న విద్యార్థులకు సంబంధించి 5,431 మంది తల్లుల ఖాతాల్లో నగదు జమ చేశారని వివరించారు. ఈ సందర్భంగా విద్యా దీవెన చెక్కును ప్రదర్శించారు. వార్డెన్లు జి.మురళి, ఎన్. అరుణ, పి.దైవకృప, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సచివాలయాలతో గ్రామ స్వరాజ్యం

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్


గ్రామసచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుర్రా, పక్కన నేతలు

సీఎస్‌పురం(పామూరు): సచివాలయ వ్యవస్థ ద్వారా జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, రాజ్యాధికారంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కలలను సాకారం చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని ఉప్పలపాడులో రూ.75 లక్షల ఎన్‌ఆర్‌ఇజీఎస్ నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, ఆరోగ్యకేంద్రాన్ని, రైతుభరోసా కేంద్రాన్ని శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, స్థానిక జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులుయాదవ్, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి స్థానిక సర్పంచ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయం, వలంటీర్ల వ్యవస్థద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేడు లబ్ధిదారుల ఇంటివద్దకే అందుతున్నాయన్నారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించి వారి మన్ననలను పొంది ప్రభుత్వానికి పేరుప్రతిష్టలు తేవాలన్నారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా రాయితీపై విత్తనాలు, ఎరువులు ఇవ్వడంతో పాటు రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేసి రైతులకు దన్నుగా నిలుస్తుందన్నారు. ఆరోగ్య కేంద్రాలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చి పేదల ఆరోగ్యానికి సీఎం వైఎస్.జగన్ భరోసానిచ్చారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులుయాదవ్, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఈఓపీఆర్డీ కే.సుందరరామయ్య, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, భైరవకోన ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, ఉప్పలపాడు సర్పంచ్ యంబడి ప్రవీణ్‌కుమార్, పుల్లగూరపల్లి సర్పంచ్ యం.భానుతేజ, ఏఎంసీ డైరెక్టర్ కే.రమణారెడ్డి, ఇండ్లా బాలయ్య, ఎస్.సుధాకర్, వివిధ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పలువురు నాయకులు, పాల్గొన్నారు.

ప్రతి బూత్‌లో వైఎస్సార్ సీపీకి మెజార్టీ రావాలి

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: నియోజకవర్గంలోని ప్రతి బూత్‌లో వైఎస్సార్ సీపీకి మెజార్టీ రావాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో 6వ సచివాలయం, 10వ వార్డు ప్రజా ప్రతినిధులు, కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హత కల్గిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు దక్కాయని చెప్పారు. సంక్షేమ లబ్ధిదారులకు పథకాల లబ్ధిని వివరించి వారిని చైతన్యవంతులుగా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి బూత్‌లోని ఓటర్ల జాబితాపై ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, కన్వీనర్లు, గృహ సారథులు సమన్వయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, స్థానిక కౌన్సిలర్ దాసరి మురళీ, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు చింతం శ్రీను, వైస్ చైర్మన్ మాణిక్యరావు, మాజీ వార్డు సభ్యుడు సయ్యద్ నాయబ్ రసూల్, కూరపాటి ఓబులేసు, పఠాన్ ఖాదర్‌ఖాన్, ఎల్‌ఐసీ నారాయణ, వాక వెంకటేశ్వర్లరెడ్డి, కె. పెద్దన్న, ఈర్ల శ్రీను, షకీలా, కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

కొండపి(సింగరాయకొండ): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి సూచించారు. కొండపి మండలంలోని కె.ఉప్పలపాడు గ్రామ సచివాలయంలో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ఆయన పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి కె.రత్నప్రభ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న డాకా పిచ్చిరెడ్డి

సస్యరక్షణతోనే పొగమల్లె నివారణ

● పొగాకు బోర్డు ఆర్‌ఎం లక్ష్మణరావు

కొండపి(సింగరాయకొండ): పొగాకు సాగులో సస్యరక్షణ చర్యలతో పొగమల్లెను నివారించవచ్చని ఒంగోలు పొగాకు బోర్డు ప్రాంతీయ అధికారి ఎం.లక్ష్మణరావు అన్నారు. కొండపి మండలంలోని జాళ్లపాలెం, పెరిదేపి, పెద్ద కళ్లగుంట గ్రామాల్లో శుక్రవారం పొగాకు పంటలను పరిశీలించారు. ఆర్‌ఎం లక్ష్మణరావు మాట్లాడుతూ.. పొగమల్లె భూమి నుంచి బయటకు వచ్చి పూత దశ రాకముందే సమూలంగా తొలగించి పొగాకు పంటకు దూరంగా రెండు అడుగుల గుంట తీసి పూడ్చిపెట్టాలని లేదా కాల్చి వేయాలని సూచించారు. పొగాకు మల్లె సోకిన పొలంలో వాడిన పనిముట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తే వ్యాప్తిని నివారించవచ్చన్నారు. పొగమల్లె సమస్యను అధిగమించాలంటే రైతులు సమష్టిగా యాజమాన్య పద్ధతులు పాటిస్తూ ఎర పంటలు సాగు చేయాలని, ఎప్పటికప్పుడు పంటమార్పిడి విధానాన్ని అవలంబించాలని చెప్పారు.


పెద్దకళ్లగుంటలో పొగాకు పంటను పరిశీలిస్తున్న పొగాకు బోర్డు ఆర్‌ఎం లక్ష్మణరావు

11న ముగ్గుల పోటీలు

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో జనవరి 11న కనిగిరిలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సుజాతారెడ్డి, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ సయ్యద్ రిజ్వాన ఖాలక్‌లు పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నూతన సంవత్సర, సంక్రాంతి పండుగ పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల, జూనియర్ కళాశాలల ప్రాంగణంలో భారీ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతిభ చాటిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామన్నారు. కౌన్సిలర్లు దేవకి సత్యావతి, ఎస్‌కే షఫీ జాస్మిన్, మహిళా నాయకురాళ్లు ఎస్‌కే నాగూర్‌బీ, భారతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.